Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 136 | Wednesday 30.04.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 136 | బుధవారం 30. 04. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్ : 9440815774

### పాక్‌కు అనుకూలంగా మాట్లాడేవాళ్లు...

# పాకిస్థాన్‌కే వెళ్లిపోండి

: డిప్యూటీ సీఎం పవన్

పహల్గామ్ దాడి నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం కీలక వ్యాఖ్యలు

మత ప్రాతిపదిక 26 మందిని చంపినా పాక్‌కు అనుకూలంగా మాట్లాడటం సరికాదు

ఉగ్రవాదం, హింసపై అందరూ ఒకేలా స్పందించాలన్న డిప్యూటీ సీఎం

మా అబ్బాయికి పిచ్చి కలలు వస్తుంటే సైకియాట్రిస్ట్ కు చూపించాం...

మధుసూదన్ కొడుకు పరిస్థితి బాధాకరం: పవన్ కల్యాణ్

పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు నివాళి అర్పించిన పవన్ కళ్యాణ్

దాడిలో మరణించిన మధుసూదన రావు కుమారుడి మానసిక స్థితిపై తీవ్ర ఆవేదన

తన కుమారుడి అనుభవంతో పోల్చి పరిస్థితి తీవ్రతను వివరణ

కళ్లెదుటే తండ్రి హత్యను చూసిన పదేళ్ల బాలుడి వేదన వర్ణనాతీతమని వెల్లడి



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** పహల్గామ్ ఉగ్రవాద ఘటన నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మత ప్రాతిపదిక 26 మందిని చంపినా పాకిస్థాన్‌కు అనుకూలంగా మాట్లాడటం సరికాదన్నారు. అలా మాట్లాడాలనుకుంటే ఆ దేశానికే వెళ్లిపోవాలని జనసేనాని అన్నారు. ఈ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఈరోజు మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ హాలులో జనసేన పార్టీ నివాళుల కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ... ఉగ్రవాదం, హింసపై అందరూ ఒకేలా స్పందించాలని అన్నారు. ఇలాంటి విషయాలపై ఓట్లు, సీట్ల కోసం మాట్లాడకూడదని తెలిపారు. ఉగ్రఘటనలో జనసేన ఓ కార్యకర్తను కోల్పోయిందని పవన్ గుర్తుచేశారు. ఉగ్రదాడిలో మిగతా 2 లో

### ఈ ఏడాది జూన్ 5 కల్లా రామ మందిర...

## నిర్మాణం పూర్తి

: నృపేంద్ర మిశ్రా



న్యూఢిల్లీ ,**చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** : అయోధ్య రామమం దిర నిర్మాణం ఈ ఏడాది జూన్ 5 కల్లా పూర్తికా నుందని శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. జూన్ 5 తర్వాత ఒకటి రెండు రోజుల్లో భక్తులు రామ మందిరం పరిసరాల్లోని వేర్వేరు ఆలయాలను దర్శించుకునే అవకాశం కల్పించనున్నట్లు ఆయన చెప్పారు. రామ మందిరం పరిసరాల్లో మహర్షి వాల్మీకి, శ్రీ వశిష్ఠ, అహల్య, నిషద్రాజ్ మహరాజ్, శబరీ మాత, అగస్త్య ముని ఆలయాలు ఉన్నాయని, ఆ అన్ని ఆలయాలను మిగతా 2 లో

### ప్రధాని పర్యటన ఏర్పాట్లను...

## పరిశీలించిన మంత్రి



గుంటూరు/ తుళ్లూరు, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ ::** ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్లను పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పి నారాయణ మంగళవారం పరిశీలించారు. మోడీ మే 2 న రాజధాని పనుల పున: ప్రారంభానికి రానున్నారు. గడువు సమీపిస్తుండడంతో ఏర్పాట్లు ముమ్మరం అయ్యాయి. ఈ నేపథ్యంలో మంత్రి అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. సభా వేదిక, పార్కింగ్ ప్రాంతాలు, వేదిక వద్దకు చేరుకునే మార్గాలను గురించి అధికారులతో చర్చించారు. వర్షం వస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి గంద రగోళానికి తావులేకుండా చూడాలని సూచించారు. మే 2 న సాయంత్రం 3.25 కి ప్రధాని అమరావతి మిగతా 2 లో

### మధుసూదన్ భార్య ఆ దాడిని వివరిస్తుంటే...

## తట్టుకోలేకపోయాము

: మంత్రి నాదెండ్ల మనోహర్

ఇటీవల జమ్మూకశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రదాడి

కావలికి చెందిన జనసేన సభ్యుడు సోమిశెట్టి మధుసూదన్ మృతి

నేడు నివాళి కార్యక్రమం నిర్వహించిన జనసేన హైకమాండ్

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు సోమిశెట్టి మధుసూదన్ రావుకు జనసేన అగ్రనేతలు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర పౌరసరఫరాలు, మిగతా 2 లో



### ప్రతిపక్షంలో చురుకైన పాత్ర...

## పోషించాలి

పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరూ ధోనీలా తయారుకావాలి: జగన్

వైసీపీ జిల్లా అధ్యక్షులతో పార్టీ అధినేత వైఎస్ జగన్ సమావేశం

పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై ప్రధాన చర్చ

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** వైసీపీ అధినేత జగన్ పార్టీ పునర్నిర్మాణంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఈరోజు పార్టీ జిల్లా అధ్యక్షులతో ఆయన కీలక సమావేశం నిర్వహించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రతిపక్షంగా సమర్థవంతంగా పని చేయాల్సిన తీరుపై ఆయన నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడే నాయకుల్లో ఉండే నిజమైన నాయకత్వ ప్రతిభ బయటపడుతుందని అన్నారు. “భారీ లక్ష్యం ఉన్నప్పుడే మిగతా 2 లో



### సైన్యానికి పూర్తి...

## స్వేచ్ఛ ఇస్తున్నాం..

: పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రధానమంత్రి మోదీ కీలక భేటీ


రక్షణ మంత్రి, సీడీఎస్, ఎన్ఎస్ఏ, త్రివిధ దళాధిపతులు హాజరు

దేశ అంతర్గత, సరిహద్దు భద్రతపై లోతైన చర్చ

ఉగ్రవాద నిర్మూలనకు సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్లు ప్రకటన

దాడికి గట్టి బదులిస్తామని ప్రధాని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** పహల్గామ్ ఉగ్రదాడి ఘటన దేశవ్యాప్తంగా మిగతా 2 లో



### విమానాశ్రయం, హోటళ్లు, చారిత్రక ప్రదేశాల్లో...

## కట్టుదిట్టమైన భద్రతచేయండి

మిస్ వరల్డ్ పోటీలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

మే 10న ప్రారంభం కానున్న మిస్ వరల్డ్ పోటీలు

అతిథులు, పోటీదారులకు అసౌకర్యం కలగకుండా చూడాలని సీఎం ఆదేశం

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ప్రతిష్ఠాత్మక మిస్ వరల్డ్ - 2025 పోటీలకు హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇవ్వనున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. పోటీల మిగతా 2 లో



# సంపాదకీయం

## పీఓకే నుంచి పరార్

పహల్గాం ఉగ్రదాడితో భారత్– పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత్ ధీటైన సమాధానం ఇచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. దీంతో.. దేనికైనా సిద్ధం, యుద్ధానికి రెడీ అంటూ పైకి మేకపోతు గాంభీర్యాలు ప్రదర్శిస్తున్నా.. పాకిస్థాన్ లోలోపల వణికిపోతుంది. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్నామని ఆధారాలతో తెలిస్తే.. అంతర్జాతీయంగా పాక్ ఒంటరి అవుతుందని తెలిసి ముందస్తు చర్యలు ప్రారంభించింది. పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి.జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత భారత్ ప్రతీకారం తీర్చుకుంటామనే భయంతో.. పాకిస్తాన్ సైన్యం పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పిఓకె) అంతటా అనేక ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ఖాళీ చేయడం ప్రారంభించిందని నిఘా వర్గాలు సోమవారం వెల్లడించాయి.. భారత దాడులను నివారించడానికి ఉగ్రవాదులను ఆర్మీ షెల్టర్లు, భూగర్భ బంకర్లలోకి మారుస్తున్నారని నిఘా వర్గాలు తెలిపాయి..పీఓకే ప్రాంతం అంతటా చాలా లాంచ్ ప్యాడ్‌లు ఉన్నట్లు భారత భద్రతా సంస్థలు గుర్తించిన కొంతసేపటికే.. పాకిస్తాన్ ఈ చర్య తీసుకుంది.. కెల్, సర్ది, దుధ్నియల్, అత్ముకం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుటా, కోట్లి, ఖుయిరట్టా, మంధర్, నికైల్, చమన్‌కోట్, జంకోట్ నుండి ఉగ్రవాదులను తరలించినట్లు నిఘా వర్గాలు చెబుతున్నాయి..ఈ లాంచ్ ప్యాడ్‌లు చాలా కాలంగా ఉగ్రవాదులను నియంత్రణ రేఖ (ఎల్ఓసి) దాటి జమ్మూ కాశ్మీర్‌లోకి ప్రవేవేశించడానికి..అలాగే.. ఉగ్రవాదులను సమీకరించే కీలక కేంద్రాలుగా పనిచేస్తున్నాయి. భారత నిఘా, ముందస్తు చర్యల నుంచి తన ఉగ్రవాద మౌలిక సదుపాయాలను కాపాడుకోవడానికి పాకిస్తాన్ ప్రయత్నాలు చేస్తున్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఎల్ఓసి వెంబడి ఉద్రిక్తతలు తీవ్రంగా పెరిగాయి.. ఈ ఉగ్రదాడిలో 26 మంది మరణించారు.గత వారం, భారత భద్రతా దళాలు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ అంతటా పనిచేస్తున్న కనీసం 42 ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లు, శిక్షణా కేంద్రాలపై నిఘా పెట్టాయి. నిఘా నివేదికల ప్రకారం, 150 నుండి 200 మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ప్రస్తుతం వివిధ శిబిరాల్లో ఉండి, చొరబాటు ప్రయత్నాలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. భారత్ వద్ద ప్రస్తుతం రెండు విమాన వాహక నౌకలు ఉన్నాయి. ఒకటి విక్రమాదిత్య, మరొకటి విక్రాంత్. ఈ నౌకలను హిందూ మహాసముద్రం, అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో భద్రతా ప్రయోజనాల కోసం వినియోగిస్తారు" అని యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్‌లో డిఫెన్స్ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్ విభాగంలో పీహెచ్‌డీ చేస్తున్న తిరునావుక్కరసు చెప్పారు."ఇది చాలా ఉద్రిక్త పరిస్థితి. పహల్గాం దాడి వెనుక నిజంగా పాకిస్తాన్ హస్తం ఉండి, యుద్ధానికి అవకాశం ఉంటే గుజరాత్, ముంబయిలను ఆ దేశం సులభంగా లక్ష్యంగా చేసుకుంటుంది. అందుకే ఆ ప్రదేశాల్లో ఎలాంటి దాడులనైనా తిప్పికొట్టేందుకు ఈ నౌకను నిర్మించారు" అని తిరునావుక్కరసు అన్నారు.శ్రీనగర్ లేదా దిల్లీ వైమానిక స్థావరాల నుంచి విమానాలను నడపడం, ఇతర ప్రాంతాల నుంచి దాడులు చేయడం కంటే, ఈ వైమానిక స్థావరం పైనుంచి దాడిని మరింత సులభంగా, వేగంగా చేయవచ్చు. పాకిస్తాన్‌కు అలాంటి విమాన వాహక నౌక లేకపోవడం ఇండియాకు అనుకూలమైన విషయం" అని అన్నారాయన.యుద్ధనౌకకు పూర్తిగా ఇంధనం నింపితే మాటిమాటికి తీరానికి రావాల్సిన పనిలేకుండా సుదీర్ఘకాలం సముద్రంలోనే పనిచేయగలదన్నారు.మధ్య యుద్ధం జరుగుతుందో లేదో ఎవరూ ఊహించలేరు. ఇప్పుడు జరుగుతున్నదంతా భారతదేశపు సంసిద్ధతను తెలియజేయడానికే" అని మాజీ లెఫ్టినెంట్ కల్నల్ త్యాగరాజన్ అన్నారు.భారత సైన్యం తన యుద్ధనౌకలు, విమానాలు, సైనిక దళాలను అంతర్జాతీయ సరిహద్దు, నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వద్ద ఉన్న స్థావరాలలో మోహరిస్తోంది. శత్రుదళాలు ఏదైనా దాడికి సిద్ధమైతే భారత్ ముందుగానే ఎదుర్కోగలుగుతుంది.ఐఎన్ఎస్ విక్రాంత్ ప్రస్తుతం కార్వార్ నుంచి ముందుకు వెళ్తోందంటే అది కూడా ఒక కారణమే. శత్రువుల ఇంధన ఉత్పత్తి కేంద్రాలు, భూ, సముద్ర, వైమానిక స్థావరాలు, సమాచార కేంద్రాలు, ఆయుధ డిపోలు, చమురు డిపోలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసేందుకు అవకాశం ఉంటుంది.'1971 యుద్ధం సమయంలో ఐఎన్ఎస్ విక్రాంత్ తూర్పు పాకిస్తాన్ (ప్రస్తుత బంగ్లాదేశ్)పై సైనిక చర్యలు, నౌకాదళ దాడులు నిర్వహించింది. ప్రస్తుత కార్యకలాపాలు 1971 యుద్ధ వ్యూహాన్నిఅనుసరిస్తూ జరిగి ఉండొచ్చు" అని త్యాగరాజన్ అన్నారు.రెండో ప్రపంచ యుద్ధం ముగిశాక ఈ నౌక నిర్మాణ పనులు ఆగిపోయాయి. అప్పుడు బ్రిటీష్ ప్రభుత్వం ఆ అసంపూర్ణ నౌకను అమ్మేస్తామని ప్రకటించింది. 1957లో భారత్ ఈ నౌకను కొనుగోలు చేసింది. నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత 1961లో దానిని జాతికి అంకితం చేశారు.సముద్ర మార్గం ద్వారా పాక్ సైనికుల దాడులను అడ్డుకుని, శత్రు లక్ష్యాలను ధ్వంసం చేసిందని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో పేర్కొంది.భారత నౌకాదళంలో 36 ఏళ్లపాటు సేవలందించిన తరువాత 1997లో విక్రాంత్‌కు విశ్రాంతిని ఇచ్చారు. దీనిని పూర్తిగా ధ్వంసం చేయడానికి ముందు 15 ఏళ్లపాటు మ్యూజియంగానూ ఉపయోగించారు.హిజ్బుల్ ముజాహిదీన్, జైష్-ఎ-మొహమ్మద్ , లష్కరే-ఎ-తోయిబా నుండి దాదాపు 60 మంది విదేశీ ఉగ్రవాదులు జమ్మూ కాశ్మీర్‌లో చురుగ్గా ఉన్నారని, 17 మంది స్థానిక ఉగ్రవాదులు ఉన్నారని నిఘా వర్గాలు నివేదించాయి..

## పాక్‌కు అనుకూలంగా మాట్లాడేవాళ్లు...



ప్రాణాలు కోల్పోయిన శ్రీపొట్టి శ్రీరాములు జిల్లా కావలికి చెందిన మధుసూదన్‌రావు ఫ్యామిలీకి పార్టీ తరపున రూ.50లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. "చనిపోయిన మధుసూదన్‌రావు ఎవరికి హాని చేశారు. కుటుంబాన్ని తీసుకుని కశ్మీర్‌కు వెళ్తే చంపేశారు. కశ్మీర్ మనది కాబట్టే అక్కడికి వెళ్లామని మధు భార్య చెప్పారు. హిందువులకు ఉన్న దేశం ఇదొక్కటే. ఇక్కడ కూడా ఉండొద్దంటే ఎక్కడికి పోవాలి. మత కలహాలు సృష్టించేవారి పట్ల అప్రమత్తంగా ఉండి ఎదుర్కోవాలి. యుద్ధ పరిస్థితులు వచ్చినా సిద్ధంగా ఉండాలి" అని పవన్ కల్యాణ్ అన్నారు.

**మా అబ్బాయికి పిచ్చి కలలు వస్తుంటే సైకియాట్రిస్ట్ కు చూపించాం...** పహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన జనసేన క్రియాశీలక సభ్యుడు సోమిశెట్టి మధుసూదన్ రావుకు ఇవాళ జనసేన పార్టీ నివాళి కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన, తండ్రిని పోగొట్టుకుని మధుసూదన్ కుమారుడు అనుభవిస్తున్న మానసిక వేదనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులకు నివాళి అర్పించే కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, కళ్లెదుటే తండ్రిని ఉగ్రవాదులు కాల్చి చంపడాన్ని చూసిన పదేళ్ల బాలుడి పరిస్థితిని తలచుకుని ఉద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, ఇటీవల సింగపూర్ లో జరిగిన అగ్ని ప్రమాదాన్ని గుర్తుచేసుకున్నారు. "మొన్న జరిగిన అగ్ని ప్రమాదంలో నా కుమారుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. అయినా కూడా, కింద పడిపోయినట్లు కలలు వస్తున్నాయని భయపడుతున్నాడు. దీనికే మేము ఆందోళన చెంది సైకియాట్రిస్ట్ కు చూపిస్తున్నాం" అని తెలిపారు. ఈ చిన్న సంఘటనకే తన కుమారుడు భయపడుతుంటే, కళ్ల ముందే తండ్రిని అత్యంత దారుణంగా ఉగ్రవాదులు కాల్చి చంపుతుంటే చూసిన పదేళ్ల బాలుడు మధుసూదన్ రావు కుమారుడి మానసిక పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవాలని పవన్ అన్నారు. ఆ పసి బాలుడు అనుభవిస్తున్న వేదన వర్ణనాతీతమని, ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మృతిచెందిన క్రియాశీలక జనసైనికుడు మధుసూదన రావు గారి కుటుంబానికి రూ.50 లక్షల ఆర్థిక సహాయం ప్రకటిస్తున్నానని పవన్ తెలిపారు. ఇది ఆర్థిక సాయంలా కాకుండా వారి కుటుంబానికి మేమున్నాం అనే భరోసా ఇస్తుందని భావిస్తూ, భవిష్యత్తులో అన్ని విధాలుగా ఎవరి కుటుంబానికి అండగా ఉంటాం అని వెల్లడించారు.

## మధుసూదన్ భార్య ఆ దాడిని వివరిస్తుంటే...

వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొన్నారు. మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ, పహల్గామ్ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సామాన్య అరటి పండ్ల వ్యాపారి కుటుంబంలో పుట్టి, కష్టపడి చదివి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా మంచి జీవితం గడుపుతున్న మధుసూదన్ రావు ఉగ్రవాదుల దాడిలో మరణించడం అత్యంత బాధాకరమని న్నారు. దాడి జరిగిన తీరును ఆయన భార్య వివరిస్తుంటే తట్టుకోలేకపోయానని ఆవేదన చెందారు. ఈ ఘటన జరిగిన వెంటనే పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు మూడు రోజుల పాటు సంతాప దినాలుగా ప్రకటించామని నాదెండ్ల తెలిపారు. మృతుడి ఆత్మశాంతికి వివిధ కార్యక్రమాల ద్వారా నివాళులర్పించామని, భారతీయుల ఐక్యతను చాటేందుకు మానవహారం కూడా నిర్వహించామని వివరించారు. పార్టీ శ్రేణులలో జాతీయవాదాన్ని పెంపొందించేలా పవన్ కల్యాణ్ పార్టీని నిర్మించారని పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కచ్చితంగా దీటైన, బలమైన సమాధానం ఇస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ప్రతిపక్షంలో చురుకైన పాత్ర...

బ్యాట్స్‌మన్ ప్రతిభ ఏంటో తెలుస్తుంది. అప్పుడే అతడు ప్రజలకు ఇష్టమైన ఆటగాడు అవుతాడు. రాజకీయాల్లో కూడా ఇది అంతే. ప్రతిపక్షంలో మనం చేసే పనుల ద్వారానే మనల్ని మనం నిరూపించుకుంటాం. ప్రజల్లో, పార్టీలో గౌరవం, ఇమేజ్ పెరుగుతాయి. మన పనితీరుతోనే మన్ననలు పొందగలుగుతాం. అందరూ ధోనీలా తయారు కావాలి" అని చెప్పారు. జిల్లాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణం స్పందించి, బాధితులకు అండగా నిలవాలని జిల్లా అధ్యక్షులకు జగన్ పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక అంశాలపై గట్టిగా పోరాడాలని, పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహించాలని స్పష్టం చేశారు. "మనం రాజకీయ నాయకులం. మన జీవితాలను రాజకీయాలకే అంకితం చేశామన్న విషయాన్ని మర్చిపోవద్దు. ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయకూడదు. ప్రతిపక్షంగా మనకు లభించిన అవకాశాలను వృథా చేసుకోకూడదు" అని సూచించారు. జిల్లా స్థాయిలో ప్రజా సంబంధిత అంశాలను సమర్థవంతంగా వెలుగులోకి తీసుకొస్తేనే ప్రజలకు మరింత చేరువ కాగలమని జగన్ అన్నారు. తిరిగి అధికారంలోకి వస్తేనే ప్రజలకు మరింత మంచి చేయగలమని, ఆ తపనతోనే రాజకీయాలు చేస్తున్నామని తెలిపారు. తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణానంతరం ప్రతి ఇంట్లో తన ఫోటో ఉండాలనుకున్నానని, అదే స్ఫూర్తితో జిల్లా అధ్యక్షులు కూడా తమ సేవలతో ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. పార్టీ నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కూడా ఈ సందర్భంగా ఆయన జిల్లా అధ్యక్షులకు సూచించారు.

## సైన్యానికి పూర్తి...

కలకలం రేపిన నేపథ్యంలో, భద్రతా పరిస్థితులపై చర్చించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఢిల్లీలోని ప్రధానమంత్రి అధికారిక నివాసంలో జరిగిన ఈ కీలక భేటీలో దేశ భద్రతకు సంబంధించిన కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. సుమారు గంటన్నర పాటు సాగిన ఈ సమావేశానికి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ తో పాటు త్రివిధ దళాల అధిపతులు, ఇతర కీలక భద్రతా అధికారులు హాజరయ్యారు. ప్రధాని నివాసం ఈ అత్యున్నత స్థాయి చర్చలకు వేదికైంది. ముఖ్యంగా పహల్గామ్ దాడి అనంతర పరిణామాలు, సరిహద్దుల్లో ప్రస్తుత భద్రతా వాతావరణం, దేశ అంతర్గత భద్రతకు సంబంధించిన అంశాలపై ఈ సమావేశంలో కూలంకషంగా చర్చించారు. ఉగ్రవాద ముప్పును ఎదుర్కోవడానికి భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై కీలక వ్యూహరచన జరిగినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత సాయుధ బలగాల శక్తి సామర్థ్యాలపై తనకు పూర్తి విశ్వాసం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించడమే జాతీయ సంకల్పమని ప్రధాని పునరుద్ఘాటించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా, ఉగ్రవాదాన్ని అణచివేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడానికి భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. పహల్గామ్ దాడికి పాల్పడిన వారికి తగిన రీతిలో గట్టి బదులిస్తామని కూడా ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

**కేంద్ర హోంమంత్రిత్వ శాఖ కార్యాలయంలోనూ..**

ఇదిలా ఉండగా, ఇదే అంశంపై కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కార్యాలయంలోనూ మంగళవారం సాయంత్రం మరో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో వివిధ కేంద్ర సాయుధ పోలీసు బలగాల (సీఏపీఎఫ్) డైరెక్టర్ జనరల్స్ పాల్గొన్నారు. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్), సహస్ర సీమ బల్ (ఎస్ఎస్‌బీ), ఇండో–టిబిటెన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ), నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ), అస్సాం రైఫిల్స్ డీజీలు ఇందులో పాల్గొని, పహల్గామ్ దాడి అనంతర చర్యలు, భద్రతా ఏర్పాట్లపై సమీక్ష జరిపినట్లు తెలుస్తోంది.

### నాడు కేసీఆర్‌తో ఆమరణ దీక్ష...

## చేయించింది మేమే!: జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ 2009 నాటి దీక్షపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ కోసం కేసీఆర్ ఉద్యమం చేశారని, కష్టాలు పడ్డారని, అందులో ఎవరికీ అనుమానం లేదని ఆయన అన్నారు. అయితే, తెలంగాణ కోసం ఆయన దీక్ష చేస్తున్న సమయంలో ఒకానొక దశలో వెనక్కి తగ్గే పరిస్థితి కనిపించిందని, ఆ సమయంలో తెలంగాణ కాంగ్రెస్ నేతలందరూ కలిసి కోదండరాం, మంద కృష్ణ మాదిగ వంటి వారి ద్వారా ఆయనతో ఆమరణ నిరాహార దీక్షను కొనసాగింపజేశామని తెలిపారు. తాను నిజమే చెబుతున్నానని ఆయన స్పష్టం చేశారు.

**అందుకే సభ విజయవంతమైంది :** కేసీఆర్‌కు తాము స్వాతంత్రం ఇచ్చామని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన స్వాతంత్రం వల్లే బీఆర్ఎస్ పార్టీ ఎల్కతుర్తి సభ విజయవంతమైందని జగ్గారెడ్డి పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రతిపక్షాలకు సభలు నిర్వహించుకోవడానికి అవకాశం ఎప్పుడూ ఇవ్వలేదని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే తెలంగాణ ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటున్నారని అన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఈ పరిస్థితి లేదని విమర్శించారు. ప్రతిపక్షాలకు సభలు, సమావేశాలు పెట్టుకునే అవకాశమే ఇవ్వలేదని, పోలీసులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ నాయకులను నిర్బంధాలకు గురిచేశారని ఆరోపించారు. ప్రజలు తమ ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం వల్లే రాత్రిపూట ప్రశాంతంగా నిద్రపోగలుగుతున్నారని పేర్కొన్నారు. గత పాలకుల హయాంలో ప్రజలకు తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకునే అవకాశం కూడా దక్కలేదని, కానీ తమ ప్రభుత్వం ఆ స్వేచ్ఛను కల్పించిందని తెలిపారు. రైతుల సంక్షేమం విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం మెరుగ్గా పనిచేస్తోందని జగ్గారెడ్డి అన్నారు. వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించడం ద్వారా రైతులకు గత ప్రభుత్వం కంటే అధిక ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. "ఐదు ఎకరాలు ఉన్న రైతుకు రైతుబంధు ద్వారా రూ. 75 వేలు వస్తున్నాయి. ప్రభుత్వం ఇప్పుడు ఇస్తున్న రూ.500 బోనస్‌తో అదనంగా మరో రూ. 50 వేల వరకు లబ్ధి చేకూరుతుంది. ఇది రైతులకు సంతోషం కలిగించే విషయమే కదా" అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. రైతు రుణమాఫీ విషయంలో ఎవరు గొప్పో ప్రజలే నిర్ణయిస్తారని అన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 20 వేల కోట్లు మాఫీ చేయడం గొప్పదో, లేక కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే సంవత్సరంలో రూ. 22 వేల కోట్లు మాఫీ చేయడం గొప్పదో ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

## ప్రధాని పర్యటన ఏర్పాట్లను...



వస్తారని, పర్యటనకు సంబంధించి 90 శాతం పనులు పూర్తయ్యాయని మంత్రి చెప్పారు. బుధవారం నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. రూ.43 వేల కోట్ల పనులను ప్రధాని ప్రారంభిస్తారని మంత్రి చెప్పారు. మూడేళ్లలో రాజధాని పనులు పూర్తి చేస్తామన్నారు. సోమవారం రైతులతో ముఖ్యమంత్రి చంద్రబాబు రెండుగంటలపాటు మాట్లాడారని, 29 గ్రామాల రైతులను ప్రధాని సభకు రావాలని ఆహ్వానించారని చెప్పారు. అమరావతిపై పార్లమెంట్ లో చట్టం చేయాలని రైతులు అడిగారని, చట్టబద్ధత అంశాన్ని పరిశీలించాలని సిఎం అధికారులకు సూచించారని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా కమిషనర్ వీర పాండ్యన్, కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, ఎస్పి సతీష్ కుమార్, సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు

## ఈ ఏడాది జూన్ 5 కల్లా ...



జూన్ 5న ప్రారంభం కానున్నాయని మిశ్రా వెల్లడించారు. రామ్ దర్బార్‌లో, రామ మందిరం పరిసరాల్లోని ఆరు ఆలయాల్లో జూన్ 5న పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 5 నాటి కార్యక్రమాలకు సంబంధించిన పూర్తి వివరాలను చంపట్ రాజ్ వెల్లడిస్తారని చెప్పారు. రామ మందిరం నిర్మాణ క్రమంలో ఎదురైన అన్ని సవాళ్లను టీమ్ వర్క్‌తో అధిగమించామని నృపేంద్ర మిశ్రా చెప్పారు. ప్రతి రోజూ సవాళ్లు ఎదురయ్యాయని, ఆ సవాళ్లంటిని పరిష్కారాలు లభించాయని అన్నారు. భవిష్యత్తులో వెయ్యేళ్లపాటు చెక్కు చెదరకుండా ఉండేలా ఆలయ నిర్మాణం జరిగిందని తెలిపారు.

## విమానాశ్రయం, హొటళ్లు...

నిర్వహణకు సంబంధించి జరుగుతున్న సన్నాహక పనులను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. మే 10వ తేదీ నుంచి మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో, పోటీల్లో పాల్గొనేవారికి, హాజరయ్యే దేశ, విదేశీ అతిథులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. వారి బస, ప్రయాణం వంటి విషయాల్లో లోటుపాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి కార్యక్రమం కావడంతో భద్రతాపరమైన అంశాలపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. ముఖ్యంగా విమానాశ్రయం, అతిథులు బస చేసే హొటళ్లు, వారు సందర్శించే అవకాశం ఉన్న చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నగరానికి వచ్చే అతిథులు హైదరాబాద్‌లోని పర్యాటక ప్రదేశాలను సందర్శించేలా అనువైన ఏర్పాట్లు చేయాలని కూడా ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోటీల ప్రారంభానికి సమయం దగ్గరపడుతున్నందున, నగర సుందరీకరణకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ ప్రతిష్ఠను ఇనుమడింపజేసేలా ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

## పాకిస్థాన్ ను నాలుగు ముక్కలు చేయాలి: సుబ్రహ్మణ్యస్వామి ట్వీట్





న్యూఢిల్లీ : బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సుబ్రమణ్యస్వామి చేసిన ఓ ట్వీట్ ప్రస్తుతం రాజకీయ, దౌత్య వర్గాల్లో తీవ్ర చర్చకు కారణమైంది. పాకిస్థాన్ ను విచ్ఛిన్నం చేసి, నాలుగు ప్రాంతాలుగా విభజించాలంటూ ఆయన చేసిన సూచన ప్రకంపనలు సృష్టిస్తోంది. "పాకిస్థాన్ ను విచ్ఛిన్నం చేయడమే మన దీర్ఘకాలిక లక్ష్యం" అని ఆయన తన ట్వీట్‌లో పేర్కొన్నారు. పాకిస్తాన్‌లోని బలూచిస్థాన్, సింధ్, పఖ్తూనిస్థాన్ ప్రాంతాలు విడిపోయి స్వతంత్ర దేశాలుగా ఏర్పడాలని ఆయన అన్నారు. పాక్ లోని పశ్చిమ పంజాబ్ ప్రాంతాన్ని వ్యంగ్యంగా 'బకిస్థాన్' అని సంబోధిస్తూ, దానిని శత్రువుగా చూడాలని అభిప్రాయపడ్డారు. ఈ ట్వీట్ ద్వారా, పాకిస్థాన్ లోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న వేర్పాటువాద ఉద్యమాలకు స్వామి పరోక్షంగా మద్దతు ప్రకటిస్తున్నట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా బలూచిస్థాన్, సింధ్, పఖ్తూనిస్థాన్ లలో దశాబ్దాలుగా స్వాతంత్ర్య ఆకాంక్షలు, అసంతృప్తి కొనసాగుతున్న నేపథ్యంలో స్వామి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. బలూచిస్థాన్ ప్రాంతానికి చెందిన బలోచ్ లిబరేషన్ ఆర్మీ వంటి సంస్థలు పాక్ ప్రభుత్వంతో పోరాడుతున్న విషయం తెలిసిందే. ఇదే తరహా అభిప్రాయాలను గతంలో ఇతర బీజేపీ నేతలు కూడా వ్యక్తం చేశారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ఇటీవల మాట్లాడుతూ, బలూచిస్థాన్ స్వాతంత్ర్య ఉద్యమం కారణంగా పాకిస్థాన్ నుంచి విడిపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే కూడా 2025 నాటికి పాకిస్తాన్ మూడు ముక్కలవుతుందని (బలూచిస్థాన్, పఖ్తూనిస్థాన్, పంజాబ్) అభిప్రాయపడ్డారు. స్వామి తాజా ట్వీట్ ఈ చర్చను మరోసారి తెరపైకి తెచ్చింది.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.....
## పర్యటన విజయవంతం చేయండి...
### టిడిపి జిల్లా అధ్యక్షుడు సి ఆర్ రాజన్




అమరావతి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 29: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమరావతి పర్యటన విజయవంతం చేయాలని చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షుడు డాక్టర్ సి ఆర్ రాజన్ అన్నారు బాపట్ల జిల్లా పర్చూర్ నియోజకవర్గంలో ప్రధానమంత్రి మోడీ పర్యటన సందర్భంగా పర్చూర్ నియోజకవర్గ అబ్జర్వర్గా సిఆర్ రాజన్ ను నియమించారు దీంతో పర్చూర్ నియోజకవర్గంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అలాగే కూటమి నాయకులందరూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమరావతి పర్యటన విజయవంతనికి అందరూ కృషి చేయాలని తెలిపారు ఈ సందర్భంగా డాక్టర్ సి.ఆర్ రాజన్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా వైసిపి పాలనలో అమరావతి అభివృద్ధిని అడ్డుకోవడం జరిగింది మరల తెలుగుదేశం అధికారం కు వచ్చినా వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో అమరావతి పనులు పునర్ ప్రారంభానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వస్తున్నారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జయచంద్ర నాయుడు పాల్గొన్నారు.

## సిఐటియు నూతన కమిటీ ఎన్నిక



శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 29: శ్రీకాళహస్తి సీఐటీయూ శ్రీకాళహస్తి ప్రాంతీయ కమిటీ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆ సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. అధ్యక్షులుగా కావేరిపాకం వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా పెనగడం గురవయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ సభ్యులు తీర్మానించారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తమవంతు శక్తివంచన లేకుండా పోరాడుతామని అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు.


## డీసీసీబీ చైర్మన్‌కు సన్మానం



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 29: శ్రీకాళహస్తి డీసీసీబీ చైర్మన్గా నియమితు లైన అమాస రాజశేఖర్‌రెడ్డిని ఆయన స్వగృహంలో మంగళవారం కాపుగున్నేరి సింగిల్‌విండో మాజీ చైర్మన్ తాటిపర్తి రవీంద్రనాథ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను ఘనంగా సత్కరించి ముక్కంటి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈసందర్భంగా శ్రీకాళహస్తి మండల పరిధి లోని రైతులకు డీసీసీబ్యాంకు ద్వారా సకాలంలో రుణాలు ఇప్పించి వారిని ఆదుకోవాలని కోరారు.

## ఉచిత వేసవి బడి ప్రచార....
## పుస్తకాల ఆవిష్కరణ.

హిందూపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 29: హిందూపురం పట్టణంలో గల సువర్ణ భారతి కళాశాల యాజమాన్యం ఛైర్మన్ నీలకంఠారెడ్డి, ఏటి అనిల్ తరపున త్యాగరాజ నగర్ లోగల మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాలలో దాతలు అరుణ - సివి నాగరాజు సౌజన్యంతో నిర్వహించు ఉచిత వేసవిబడుల ప్రచార పుస్తకాలు ముంద్రించి ఇచ్చిన శుభ సందర్భంగా మంగళవారం ఆ కళాశాల ఛైర్మన్ నీలకంఠా రెడ్డి చేతుల మీదుగా పుస్తకాల ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నీలకంఠా రెడ్డి మాట్లాడుతూ నిర్వాహకులు కె.సాయికళ-కె.మాళప్ప దంపతులు వస్తు రూపేణా దాతలు అందించు సాయంతో 27 సం.రాల నుండి ఉచిత వేసవి బడులు నిర్వహించడం అభినందనీయం అన్నారు. నిస్వార్థంగా సమాజానికి ఉపయోగడే వ్యక్తులకు,సంస్థలకు సాయం చేయడం వల్ల గర్విస్తున్నామన్నారు. 6-14 సం.రాల చిన్నారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం పరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు వెంకట్, జనార్ధన్, అరుణ,అభిలాష, అకౌంటెంట్ రాము, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బాలవివాహాల నిర్మూలనకు మతపెద్దలకు అవగాహన




శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 29: శ్రీకాళహస్తి బాల్య వివాహాల నిర్మూలనకు మతపెద్దలకు అవగాహన కల్పిస్తున్నట్లు ప్రగతి సంస్థ డైరెక్టర్ కేవీ రమణ అన్నారు. మంగళవారం శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్‌లో మతపెద్దలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీ రమణ మాట్లాడుతూ జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ కోసం, బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రగతి స్వచ్ఛంధ సంస్థ గత 20 సంవత్సరాలుగా కృషిఛ చేస్తోందన్నారు. అక్షల తృతీయ అనేది దేశంలో కొన్ని చోట్ల పెళ్లిళ్ల సీజన్‌గా పరిగణిస్తారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలను నిర్మూలించడానికి మతపెద్దలతో అవగాహన కార్యక్రమం చేపట్టిన్నట్లు తలలెఇపారు. వారు అందిస్తున్న సహకారం మరువలేనిదని తెలిపారు. అక్షయ తృతీయ రోజున జిల్లాలోఒక బాల్య వివాహనం జరగకుండా చూస్తామన్నారు. ఇందకు కలిసికట్టు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ రాజారెడ్డి, మండల కోఆర్డినేటర్ ప్రభాకర్, రాష్ట్ర యానాదిసంఘం అద్యక్షుడు చందమామల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మక సేవా రత్న అవార్డు అందుకున్న జిక్రియ(సలీమ్ అహ్మద్)..
## సేవారంగానికి లభించిన అరుదైన గుర్తింపు....

వి.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 29: వి.కోట మండలానికి చెందిన ప్రముఖ సేవా కార్యకర్త,ఎ1 ఫౌఎన్జీవో(ఎన్జీవో) స్టేట్ జాయింట్ జిక్రియ చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలను గుర్తించి ఛైర్మన్ డాక్టర్ అమీన్ చేతుల మీదుగా "గౌరవ సేవా రత్న"అవార్డు అందుకోవడం జరిగింది. విలేకరుల సమావేశంలో జిక్రియ మాట్లా డుతూ చిత్తూరు జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా అన్నదానాలు,దుప్పట్లు, ఆశ్ర మాలకు నిత్యావసర వస్తువులు,అనాథ శవాల అంత్యక్రియలు,స్కూల్ పిల్లలకు విద్యాసామాగ్రి,పేద ప్రజలకు సేవ చేయ డం,ఆ దేవుడు ఇచ్చిన వరంఅని అన్నా రు.అలాగే ఇంకా మరెన్నో సేవా కార్యక్ర మాలతో ముందుకు వెళ్తానని నన్ను ప్రోత్సహిస్తున్న ఎ1 ఫౌండేషన్ కుటుంబ సభ్యులకు,నా మిత్రులకు, ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేస్తూ సేవచేయడం తన లక్ష్యం అని ఈ అవార్డు అందించిన ఎ1 ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ అమీన్, మేము చేస్తున్న సేవలను ప్రజల్లో కి తీసుకెళుతు న్న పత్రిక విలేకరులకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.





## కిశోర్ వికాసం తో బంగారు భవిష్యత్తు




సదుం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 29: కిశోర వికాసంతో బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని ఎంపీడీవోహరిబాబు అన్నారు. సదుం ఎంపీడీవో కార్యాలయం లో మంగళవారం కిషోర్ వికాసం పై అంగన్ వాడి సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఎంపీడీవో మాట్లాడుతూ బాల హక్కులు పరిరక్షణ మరియు సైబర్ భద్రత ఆన్లైన్ భద్రతపై వివరించారు.సిడిపిఓ మల్లీశ్వరి మాట్లా డు తూ బాలికల హక్కులు.. ఆర్థిక నిర్వహణ . బాలికల సంరక్షణ తదితర వాటిపై సమగ్రంగా వివరించారు. బాల్య వివాహాలను నివారించడానికి అన్ని శాఖల అధికారులు సమయముతో పనిచేయాలన్నారు.ఫోక్సో చట్టం.... గుడ్ టచ్.. బ్యాడ్ టచ్. గురించి వివరించారు. ఎంఈఓ దామోదర్ మాట్లాడుతూ విద్య నైపుణ్యాలను మెరుగుపరచాలని అన్నా రు. అలాగే గ్రామాల్లో డ్రాప్స్ లేకుండా చూడాలన్నారు అన్నారు. వెలుగు ఏపిఎం హరి ప్రసాద్ మాట్లాడుతూ వెలుగు సంఘాల ఆర్థికంగా వాహనం గురించి వివరించారు. అలాగే కిశోర బాలికలు నైపుణ్యాన్ని పెంచుకుని తల్లిదండ్రులకు ఆసరాగా ఉండాలని కోరారు. కిశోర వికాసం సమ్మర్ క్యాంప్ సచివాలయం వారిగా మే 2 నుంచి జూన్ 10వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

### 1998 ఎం.టి.ఎస్.టీచర్ ....
## రోషన్ ఆలీఖాన్ గుండెపోటుతో మృతి
### ప్రభుత్వం ఎంటిఎస్ బాధిత కుటుంబాలను ఆదుకోవాలి.



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 29: పలమనేరు రూరల్ మండలంలో పని చేస్తున్న రోషన్ ఆలీఖాన్(56) అనే 1998 ఎం.టి.ఎస్. ఉపాధ్యా యులు బుధవారం వేకువజామున గుండెపోటుతో మృతి చెందారు. దీంతో ఆయన కుటుంబసభ్యు లు మిత్రులు శ్రేయోభిలాషులు తీవ్ర విచారం. వ్యక్తం చేస్తూ మనోవేదన కు గురయ్యారు.బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యం అందించి ప్రగాఢ సానుభూ తిని తెలిపారు. కార్యక్రమంలో పలువురు ఎంఈఓ లు,ఉపాధ్యాయులు,రిటైర్డ్ ఉపా ధ్యాయులు,ఉపాధ్యాయ సంఘాలు పాల్గొన్నాయి.ఎంటిఎస్ ఉపాధ్యాయు లను ప్రభుత్వం ఆదుకోవాలి.రెండేళ్ల క్రితం ఉద్యోగాలలో చేరిన 1998 డిఎస్సి క్వాలి ఫైడ్ టీచర్స్ వయస్సు రీత్యా, ఆరోగ్యం రీత్యా,ప్రమాదాల రీత్యా పదులు సంఖ్య లో చనిపోతు న్నారు.ఇటువంటి బాధిత కుటుంబాలకు ఆదరణ లేక వీధిన పడు తున్నాయి.కనుక ప్రభుత్వం ప్రత్యేక చొర వ చూపి మానవతా దృక్పథంతో వీరికి 12 నెలలు వేతనం,62 సంవత్సరాల పదవీ విరమణ సౌలభ్యం కల్పించి ఆదుకోవాలని బాధిత కుటుంబసభ్యులు, ఎంటిఎస్ ఉపాధ్యాయ లోకం ముక్త కంఠంతో వేడుకుంటు న్నది.ఎన్ టి ఏ లక్ష్యం ఎంటిఎస్ లకు 62సంవత్సరాలు. రాష్ట్ర అధ్యక్షులు స్థానిక నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు రోషన్ ఆలీఖాన్ మృతి వార్తను తెలుసు కొన్న రాష్ట్ర అధ్య క్షులు కె.శ్రీనివాస రాజు స్పందించి.రోషన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతిని అందించారు.నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఏంటీఎస్ టీచర్స్ ను ఆదుకోవడమేగాక ఏంటీఎస్ లకు 62 సంవత్సరాల పదవీ విరమణ లక్ష్యంగా పనిచేస్తున్నా మని వెల్లడించారు.

### కిశోర వికాసం తోనే .....
## ఉజ్వల భవిష్యత్తు సాధ్యం
### ఎంపీడీవో రాజశేఖర్ బాబు




కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 29: కిశోర వికాసంతోనే బాలికల ఉజ్వల భవి ష్యత్తు సాధ్యమవుతుందని ఎంపిడిఓ రాజశేఖర్ బాబు అన్నారు. పులిచెర్ల మండలం పులిచెర్ల సచివాలయ పరిధిలో కీశోర వికాసం



అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమాజంలో ఎంపీడీ వో రాజశేఖర్ బాబు మాట్లాడుతూ బాలి కలు బంగారు భవిష్యత్తుకు కిశోరవికాసం దోహదపడుతుందని అన్నారు. కిశోర బాలికలకు విజ్ఞానం సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉండాలని అప్పుడే బాలికలు అన్ని విధాల అభివృద్ధి చెందుతారని అన్నారు. బాలికలు కౌమర దశలో ఆరో గ్యంపై తీసుకోవాల్సిన సూచనలు సల హాలు ఎంతో అవసరమని అన్నారు.మహి ళా పోలీస్:- భారతి మాట్లాడుతూ 11 నుండి 18సంవత్సరాల కిశోర బాలిక లు రుతుక్రమ శుభ్రత లింగ అసమానత రక్షణ సైబర్ ఆన్లైన్ భద్రత తదితర అంశా లపై అవగాహనకలిగి ఉండాలనిఅన్నారు. అలాగే ఫోక్స్ చట్టము, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ పీ ఎం చంద్రమోహన్, హెల్త్ సూపర్వైజర్ శారద, అంగన్వాడి సూపర్వైజర్లు విజయలక్ష్మి,రమాదేవి,ఎం. పి.హెచ్.ఓ యశోద,చిన్నక్క, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఆర్ పురం లో కిషోర వికాసం పై.....
## అవగాహన కార్యక్రమం




ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 29: స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక ఎంపీడీవో ఆఫీస్ నందు కిషోర్ వికాసం గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కౌమార దశలో పిల్లల జరిగే వివిధ రకాల అభివృద్ధి మార్పులు గురించి వివరించడం జరిగింది సిడిపిఓ శ్రీమతి పద్మ సునంద మాట్లాడుతూ యుక్త వయసు గల బాలబాలికల్లో వచ్చే మార్పుల గురించి గమనిస్తూ వారు ఎదుర్కొనే వివిధ సమస్య గుర్తించి వివిధ శాఖల వారు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీమతి భారతి ఐకెపి ఎపిఎం గారు మహిళా పోలీసులు ఏఎన్ఎంలు గ్రామ సమాఖ్య అధ్యక్షులు అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మేము సైతం సమాజం కోసం





పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 29: అన్నమయ్య జిల్లా పీలేరు మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ ప్రభుత్వ ఆసుపత్రి లో గర్భిణీ స్త్రీలు కు అన్నదానం,పిల్లల కోసం నెబ్యులైజర్ అందించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరంటెండెంట్ డాక్టర్ చంద్ర శేఖర్ ,ఎస్సై బాలకృష్ణ అరబిందో ఫార్మా ఫౌండేషన్ మరియు మేము సైతం సమాజం కోసం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మామిడి తోటను ధ్వంసం చేసిన ఒంటరి ఏనుగు ??
## చేతికి అందిన పంటతో రైతుకు అపార నష్టం







కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 29: పులిచెర్ల మండలం పాళెం పంచాయతీ జూపల్లె వారిపల్లెలో. ఒంటరి ఏనుగు వీరంగం చేస్తున్నది. ఈ నేపథ్యంలో జూపల్లి వారి పల్లికి చెందిన రైతు సుబ్రహ్మణ్యం మామిడి తోటలో మామిడి చెట్ల పై బీభత్సం సృష్టించింది. మామిడి తోటలో మామిడి చెట్టును ధ్వంసం చేయడంతో కాపు కొచ్చిన కాయలు నేల పాల కావడంతో తీవ్ర నష్టం జరిగింది. ఒంటరి ఏనుగు పాళెం పంచాయితీ సరిహద్దుల్లో రాత్రి వేళల్లో ఉంటూ చుట్టుపక్కల పొలాలపై జిలుమ్ చూపిస్తూ పంటలు నష్టం చేస్తుంది. ఫారెస్ట్ అధికారులు, ఫారెస్ట్ ట్రాకర్స్ పర్యవేక్షణలో ఉన్న దిక్కుతోచని దిశలో ఒంటరి ఏనుగు ప్రయాణం సాగిస్తూ ఇటు ఫారెస్ట్ అధికారులను అటు ఫారెస్ట్ ట్రాకర్స్ ను ముప్పతిప్పలు పాలు చేస్తుంది. ఫారెస్ట్ సిబ్బంది అందరూ ప్రత్యేక చొరవ తీసుకొని దూర ప్రాంతాలకు ఒంటరి ఏనుగును తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

## మండలంలోని రజక కులస్తులను ..... ఆదుకోండి.



వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 29: పలమనేరు నియోజకవర్గ వీకోట పట్ట ణంలోని శ్రీగంగాభవాని రజక సేవసంఘం అధ్యక్షులు, సభ్యులు కలసి నిన్నటి రోజు చిత్తూరు జిల్లా శ్రీయుత కలెక్టర్ కి సోమ వారం రోజు మండల అభివృద్ధి అధికారి గార్లకు తమ డిమాండ్ల తో కూడిన వినతి పత్రాలను అందించడం అయినది. వివ రాల్లోకి వెళితే సంఘంఅధ్యక్షుడు మోహన్, సభ్యులు మాట్లా డుతూ... ఎన్నో సంవత్సరాల నుండి మా కులవృత్తి అయిన దోబీ బట్టలు ఉతకడం, బట్టలు ఇస్త్రీ వేయడం పనులపై ఆధార పడి చాలీ చాలని ఆదాయాలతో జీవనాలను కొన సాగిస్తున్నామని కావున మన ఈ ప్రభు త్వములో మమ్ములను గుర్తించి, ప్రభు త్వం తరఫున మాకు రావాల్సిన అన్ని విధాలైన సౌకర్యాలను కల్పించి మమ్మ ల్ని ఆదుకోవాలని కోరినారు.ఈ సందర్భం గా మోహన్ మీడియాతో మాట్లా డుతూ మాకు కావలసిన సౌకర్యాలను రాతమూ లకంగా కలెక్టర్ కి ఎంపీ డీవో కి అందించి నామని, మా రజక కులస్థులకు దోబీ ఘాట్, ధోబి కాలనీ ఒకేచోట నిర్మించి విద్యుత్ సౌకర్యం, బోరు బావి సౌకర్యం, నీళ్లు ట్యాంకు ఏర్పాటు చేసి ఇవ్వాలని మరియు మా కులస్తులకు ప్రభుత్వం తరఫున మా కుటుంబాలలో చదువు కున్న నిరుద్యోగ యువతీ యువ కులకు ఒక్కొక్కరికి 5 లక్షల దాకారుణా లు ఇచ్చి మాకు కావలసిన ఇస్త్రీ బాక్సులు,వాషింగ్ మిషన్లు,డ్రై క్లీనింగ్ మిషన్లు ఇచ్చి మమ్మ ల్ని ప్రోత్సహించాలని మా పిల్లలు చదువు కోవడానికి హాస్టల్ సౌక ర్యాలు కల్పించా లని, మా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని,భూమిలేని నిరు పేద రజకుల కు జీవనోపాది కింద భూమి, పాడి పశువు లను అందివాలని, గత తెలుగుదేశం ప్రభుత్వం లో నిర్మించిన ధోబి ఘాట్లు మరమ్మతులకు గురైన వాటి ని పునర్ నిర్మించి మాకు అందివ్వాలని , మా రజక కులంలో చదువుతున్న విద్యార్థిని విద్యా ర్థులకు హాస్టల్ సౌకర్యం స్కాలర్షిప్లు తది తర సౌకర్యాలు కల్పించాలని కోరినారు.

## ఘనంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ..... కంచర్ల శ్రీకాంత్ జన్మదిన వేడుకలు..



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 29: కుప్పం పట్టణంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కుప్పం పట్టణంలోని శ్రీ తిరుపతి గంగమాంబఆల యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.టపాకా యలు కాల్చి, భారీ కేక్ ను కట్ చేసి, ఒక రికొకరుపంచిపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ బాబు, రాజ్ కుమార్,గోపీనాథ్,సత్యేంద్రశేఖర్, మంజునాథ్,టిడిపి నాయకులు, మహిళ లు పాల్గొన్నారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో మున్సిపల్ 16 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి హర్ష ధర్మ తేజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కారులో వచ్చి... మరీ దొంగతనాలు...

కాకినాడ : వేసవి కాలంలో పిల్లలకు సెలవులు కావడంతో చాలా మంది విహార యాత్రలకు వెళ్తుంటారు. లేదా చుట్టాల ఇళ్లకు వెళ్తుంటారు. సరిగ్గా ఇదే సమయం కోసం ఎదురు చూస్తారు.. పక్కా ప్లానింగ్‌తో రెక్కీ నిర్వహిస్తారు.. తాళం వేసిన ఇళ్లను గుర్తిస్తారు.. తాళాలు పగుల కొట్టడం, తాళం తీయకుండానే బోల్టులు విప్పడం, అంతా ఇంట్లో నిద్రిస్తున్న సమమంలోనే లోపలకు వెళ్లకుండానే కిటికీల గూండా గుట్టు చప్పుడు కాకుండా తలుపులు తీయడం లో సిద్ధ హస్తులు.. పని ముగించుకున్నాక వారు వేసుకొచ్చిన కారు ఎక్కడ పార్కింగ్ చేశారో అక్కడకు వెళ్లి దోచుకున్న నగలు, నగదుతో జారుకుంటారు.. ఇలా అనేక ఇళ్లకు కన్నం వేసి అంతరాష్ట్ర ముఠా ఒకటి అంబేడ్కర్ కోనసీమ జిల్లా పోలీసులకు చిక్కింది.. తెలుగు రాష్ట్రాల్లో 32 చోరీలు చేసిన అంతరాష్ట్ర దొంగలు ముఠాను కోనసీమ పోలీసులు వలపన్ని పట్టుకున్నారు.. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా అమలాపురం పట్టణంలో 2023, 2024, 2025 సంవత్సరాల్లో చోరీలు చేసిన ముగ్గురు దొంగలను అమలాపురం పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 40 లక్షల విలువైన సొత్తును రికవరీ చేశారు. అమలాపురం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ బి. కృష్ణారావు విలేకర్ల సమావేశంలో చోరీల చిట్టాను వివరించారు. వీరి నుంచి రూ.40 లక్షల విలువైన 400 గ్రాముల బంగారు ఆభరణాలు, 500 గ్రాముల వెండి వస్తువులు, ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో తాము దొంగిలించిన సొత్తును నగదుగా మార్చుతున్న సమయంలో అమలాపురం పట్టణ పోలీసులు ఆదివారం ఉదయం అరెస్ట్ చేశారు. జిల్లా ఏఎస్పీ ఏవీఆర్పీబీ ప్రసాద్, అమలాపురం డీఎస్పీ టీఎస్ఆర్కే ప్రసాద్, పట్టణ సీఐ పి. వీరబాబుతో కలసి ఎస్పీ కృష్ణారావు ఈ చోరీల వివరాలను వెల్లడించారు.పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం పమిడిపాడు గ్రామానికి చెందిన జంగా వెంకట్రావు. అదే జిల్లా రాజుపాలెం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన దమ్ము సుధాకర్, గుంటూరు అర్బన్ జిల్లా శ్రీరామ నగర్‌కు చెందిన కాట్ల కిషోర్ బాబు ఓ ముఠాగా ఏర్పడ్డారు.. గత అయిదేళ్లుగా వీరు తెలుగు రాష్ట్రాల్లో అనేక చోరీలు చేసినట్లు పోలీసులు తెలిపారు. విలాస వంతమైన జీవితానికి అలవాటుపడ్డ వీరు ముగ్గురు కారులో తిరుగుతూ సమీపంలోని లాడ్జీల్లో దిగి ఆపై కారుపై రాత్రివేళల్లో బయలుదేరి దొంగతనాలు చేస్తుంటారని పోలీసులు తెలిపారు. పగటి పూట వీళ్లు టార్గెట్ చేసుకున్న ప్రాంతంలో రెక్కీ నిర్వహించి ఆపై కారులోనే తిరుగుతారు. లేదా సమీపంలో ఎక్కడైనా పార్కింగ్‌చేసి ఆపై నడుచుకుంటూ తిరిగి రెక్కీ నిర్వహించి టార్గెట్‌ను నిర్ణయించుకుంటారు. ఆపై ఆక్కడి నుంచి వెళ్లిపోయి తిరిగి కారులోనే తిరిగి వచ్చి సమీపంలోనే ఎక్కడైనా పార్కింగ్‌చేస్తారు. ఆపై తాళాలు గుట్టుచప్పుడు కాకుండా తీసి ఆపై దోచుకుని వారు వచ్చిన కారులోనే వెళ్లిపోతారు.

# సంఘ బహిష్కరణ హేయమైన చర్య




పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 29: అన్నమయ్య జిల్లా పీలేరు ఎస్సీలపై సంఘ బహిష్కరణ అమలు చేసిన అగ్రకులాల పెత్తందారులపై ఎస్సీ/ఎస్టీ ఆత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని నేడు మాలమహా నాడు మండల యూత్ అధ్యక్షులు జెట్టి దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో పీలేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. యుగంధర్ గారికి ప్రజాసం ఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్,సీపీఐ నాయకులు తపాయి వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ పీలేరు మండల అధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్, అఖిల భారత బంజారా సేవా సంఘం నాయ కులు మూడే హరి నాయక్ మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గం మల్లాం గ్రామం లో ఎస్సీలను సంఘ బహిష్కరణను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. స్వాతం త్రం వచ్చి సుమారు 78 సంవత్సరాలు రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవ త్సరాలు పూర్తి చేసుకున్నా ఇంకా ఇటు వంటి దురాచారాలు ఉన్నాయంటే పరిపాలన ఉన్నట్టా!లేనట్టా ఎస్సీ/ఎస్టీ లకు ప్రజాస్వామ్యంలో జీవించే హక్కు లేదా అని ప్రశ్నించారు కాకినాడ మల్లాం గ్రామంలో ఎస్సీలను సంఘ బహిష్కరణ చేయడాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ/ఎస్టీ లు ముక్తకంఠముతో ఖండిస్తున్నారని ఎన్ని చట్టాలు వచ్చినా ఎన్ని సెక్షన్లు వచ్చి న అవి కేవలం కాగితాలకే పరిమితం ప్రభుత్వాలు అగ్రవర్ణాల వారి చేతుల్లో ఉన్నంతకాలం ఆర్థిక బలం అంగబలం అధికార బలం వారి చేతుల్లో ఉన్నంతకా లం ఎస్సీ /ఎస్టీలకు అరాచకాలు ఆవేద నలు తప్పవని రాజ్యాంగం శతసంవత్స రాల వేడుకలు జరుపుకున్నా పాలకులు రాజ్యాంగంలో ఎస్సీ/ఎస్టీల కోసం పొందు పరిచిన సెక్షన్లు అములుపరిచి కఠిన శిక్ష లు విధిస్తే ఇలాంటి దారుణాలు పునరా వృతం కావు ఇంకా ఎన్నేళ్ళు ఈ పెత్తం దార్ల దౌర్జన్యాలు ఎస్సీలను సంఘ బహి ష్కరణకు గురిచేయడం దుర్మార్గం వెంట నే ప్రభుత్వం నిందితులను గుర్తించి వారి మీద ఎస్సీ /ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలి నాగ రిక సమాజంలో ఇటువంటి సామాజిక రుగ్మతలు సంఘ బహిష్కరణలను ఖండి స్తున్నామని తక్షణమే స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారు స్పందించి ఈ ఘటనపై పూర్తిగా విచారించి తగు చర్యలు చేప ట్టాలని గ్రామంలో ఎస్సీలకు రక్షణ కల్పిం చాలని సంఘ బహిష్కరణ అమలు చేసి న పెత్తందార్లపై కఠిన చర్యలు తీసుకోవా లని విద్యుత్ ఘాతం వల్ల మరణించిన యువకుని కుటుంబానికి రూ.25 లక్షలు పరిహారం ఇవ్వాలని రాబోయే రోజుల్లో ఇలాంటివి పునరావృతం కాకుండా ఎస్సీ/ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని కఠిన తరంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్యక్రమంలో బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బోదేషా వలి,ఏఐటీయూసీ ప్రధాన కార్య దర్శి కె. నరసింహులు,మాలమహానాడు సీనియర్ నాయకులు ఆర్. ద్వారకనాథ్, మచ్చా రెడ్డెయ్య, బిస్మిల్లా ఆటో యూని యన్ నాయకులు అత్తర్ ఇబ్రహీం,యం. బావాజీ,మౌలా,రిజ్వాన్,అక్రమ్, సుబ్బ రాజు,రమణ,ఖాదర్ బాషా,వరగాని వెంక టరమణ,మస్తాన్,శీనా,టి. ప్రభుతేజ,ఎ. ఆఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# క్లిష్ట పరిస్థితుల్లో దేశ ఐటీ రంగం..

## ప్రశ్నార్థకంగా మారిన టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో కంపెనీల మనుగడ..

## చిత్తూరు జిల్లా ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు...



చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 29: భారత ఆర్థిక వ్యవస్థకు ఊతనిచ్చిన ఐటీ రంగం ప్రస్తుతం క్లిష్ట పరిస్థితులను ఎదు ర్కొంటుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆందోళన వ్యక్తం చేశారు.ప్రశ్నార్థకంగా మారిన ఐటీ రంగం స్థితిగతుల పై చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ మంగళవారం ఢిల్లీ నుంచి స్పందించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం అధిరోహణ ఇంజిన్ ఐటీ రంగమన్నారు. ప్రస్తుతం దేశ ఐటి పరిశ్రమ ఇప్పుడు అపూర్వమైన అంతరాయాన్ని ఎదుర్కొంటున్న క్లిష్టమైన దేశమన్నారు.కుంచించుకుపోతున్న క్లయింట్ బడ్జెట్లను ఎదుర్కొంటుందని చెప్పారు.ఆటోమేషన్ వేగవంతంకావడం, భౌగోళిక రాజకీయ హెడ్‌విండ్‌లను తీవ్రతరం చేయడం, ఈ రంగం జెయింట్స్ - ఇన్ఫోసిస్,టిసి,విప్రో - జాగ్రత్త సంకేతాల ను జారీ చేయడం వంటి పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు.వృద్ధికి పర్యాయపదంగా ఒకసారి,పరిశ్రమ సున్నా వృద్ధి అంచనాలు,స్టాక్ ధరలను తగ్గించడం,విస్తృత నియామకాలను నియంత్రించడం వంటి అంశాలు తిరోగ మనాన్ని చూస్తున్నాయని పేర్కొన్నారు. ఒకప్పుడు అభివృద్ధి చెందుతున్న ఈ రంగం ఆశయాల ద్వారా రూపొందించ బడిన బెంగళూరు స్కైలైన్, అనిశ్చిత భవిష్యత్తును ప్రతిబింబిస్తుందని, ఈ పరిశ్రమను ఆయన ఓ ఉదాహరణగా తెలియజేశారు. ఇండియా ఐటి సూచిక ఈ సంవత్సరం దాదాపు 20% తగ్గిందని చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు,.., సాపేక్షంగా స్థిరమైన నిఫ్టీ 100 కి పూర్తి విరుద్ధంగా, ఈ రంగం స్థితిస్థాపకత పై విశ్వాసాన్ని తగ్గిస్తుందన్నారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆధ్వర్యంలో సుంకాల లక్ష్యంతో సహా రక్షణాత్మక విధానాల పునరుత్థానం ద్వైపాక్షిక వ్యాపార సంబం ధాలను మరింత దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు.తయారీ,రిటైల్ వంటి పరిశ్రమలు బడ్జెట్ కోతలు, ప్రాజెక్ట్ రద్దులతో స్పందించాయనీ.., అయితే ఇది ఒకప్పుడు అనుభవించిన భారతీయ ఐటి సంస్థలు ...,ఈ షిఫ్టులు అనాలోచిత వాతావరణాన్ని ప్రవేశపెట్టాయన్నారు. ఏదేమైనా, స్థితిస్థాపకత పాకెట్స్ మిగిలి ఉన్నాయనీ..,. బ్యాంకింగ్ , ఫైనాన్షియల్ సర్వీసెస్ డొమైన్ సాపేక్ష స్థిరత్వాన్ని ప్రద ర్శిస్తూనే ఉందన్నారు. ఇది కొనసా ల్గించే సన్నని థ్రెడ్‌ను అందిస్తుందని ఎంపీ చెప్పారు.ప్రపంచ డిమాండ్ ప్రకృతి దృశ్యం వేగంగా అభివృద్ధి చెందుతోం దనీ.., ఐతే ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ టెక్నాలజీస్, సైబర్ సెక్యూరిటీలో నైపుణ్యాన్ని కోరుకుంటా రన్నారు. కోడింగ్ కోసం బల్క్ మానవశక్తి అవసరం లేదని..,అందువల్ల ఇది వాల్యూ మ్-ఆధారిత డెలివరీ మోడల్ నుండి అధిక-విలువ ఆవిష్కరణలో పాతుకు పోయిన వాటి వరకు అభివృద్ధి చెందాల న్నారు. భారతీయుడు ఈ డొమైన్ లేదా రిస్క్ వాడుకలో ఉన్న బలమైన దావాను అమలు చేయాలని సూచించారు. అప్పు డే భారత దేశ ఐటీ రంగం ప్రపంచ నాయ కుడిగా తన స్థానాన్ని తిరిగి పొందుతుం దని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ అభిప్రాయ పడ్డారు.

## పవన్ ట్యూన్ అయిపోయారే..

విజయవాడ : జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం కానీ అసలు విషయం బోధపడలేదు. అంతకు ముందు పాలనతో పాటు సంక్షేమ పథకాలపైనే మాత్రం కాకుండా శాంతి భద్రతలు వంటి అంశాలపై కూడా ఊగిపోతూ ప్రసంగాలు చేసిన జనసేనానికి అధికారంలో ఉంటే తప్ప అర్థం కావడం లేదు. పరిమితులు, చట్టప్రకారం తీసుకోవాల్సిన చర్యలతో పాటు తాను సులువుగా చేయాలని భావించిన సమస్యలను పరిష్కరించడం అంత తేలిక కాదని గుర్తించారు. అందుకే ఆయన ఈ మధ్య కాలంలో అంటే దాదాపు పదినెలల నుంచి మౌనంగానే ఎక్కువగా ఉంటున్నారు. ఈ పరిస్థితి పవన్ కల్యాణ్ పై పెట్టుకున్న ఆశలు, ఎన్నికలకు ముందు ఉన్న ఇమేజ్ చాలా వరకూ తగ్గినట్లయింది సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే ఖజానాలో డబ్బులు కావు. డబ్బులు ఊరికే రావని అర్థమయింది. అలాగే అప్పులు కూడా అంత తేలిగ్గా పుట్టవని కూడా తెలిసింది. అధికారంలోకి వస్తే అది చేస్తాం, ఇది చేస్తామని చెప్పినా తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడం అంత సులువు కాదని అర్థం కావడం వల్లనే పవన్ కల్యాణ్ ఎక్కువగా మౌనాన్ని ఆశ్రయించారంటున్నారు. పవన్ కల్యాణ్ జనసేన పార్టీని పెట్టి పదేళ్లు దాటి పోయినా ఆయనకు మొన్నటి వరకూ ఒక క్లీన్ ఇమేజ్ ఉండేది. పవన్ కల్యాణ్ అధికారంలోకి వస్తే ఏదో చేస్తారన్న నమ్మకం ఇటు కాపు సామాజికవర్గంలోనూ, అటు పార్టీ క్యాడర్ లోనూ బలంగా ఉండేది. ఇచ్చిన మాట ఖచ్చితంగా అమలు చేస్తారని, పవన్ మాట తప్పరని భావించేవారు కానీ ఆంధ్రప్రదేశ్ లో ఉప ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్ బాధ్యతలను చేపట్టిన తర్వాత కూడా ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతున్నారన్న బాధ ఎక్కువగా ఉంది. అదే సమయంలో టీడీపీ నుంచి పదవులను రాబట్టుకోవడంలోనూ కొంత వెనకబడి ఉన్నారని జనసేన నేతలు అంటున్నారు. కూటమి ప్రభుత్వంలో టీడీపీదే పై చేయి అయినప్పటికీ పట్టుబట్టి సాధించుకునే తత్వాన్ని పవన్ కల్యాణ్ కోల్పోయినట్లు కనిపిస్తుందని సొంత పార్టీ నేతలే అంటున్నారు. అందుకే పది నెలలు దాటుతున్నా ఇప్పటి వరకూ ముఖ్య నేతలకు నామినేటెడ్ పదవులు కానీ, మరో కీలకమైన పదవులు కానీ లభించడం లేదని వాపోతున్నారు. ఇలాగే కొనసాగితే తాము నమ్ముకుని పార్టీలో ఉన్నందుకు పవన్ కల్యాణ్ ఇలా రాజీపడి తమను ఇబ్బంది పెడితే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఎప్పుడైనా జరగొచ్చుట అధికారంలోకి వచ్చిన తర్వాతే... అయితే పవన్ కల్యాణ్ కు అధికారంలోకి వచ్చిన తర్వాత సీన్ మొత్తం అర్థమయిందని, ఆయన అంతా తెలుసుకున్న తర్వాత మాత్రమే అనుభం కలిగిన నేత చంద్రబాబు డైరెక్షన్ లోనే వెళ్లడం మంచిదని ఆయన భావిస్తున్నారని జనసేన ముఖ్యనేతలు కొందరు చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించగలిగేది చంద్రబాబు మాత్రమేనని గట్టిగా నమ్మిన పవన్ కల్యాణ్ అందుకు అనుగుణంగా ట్యూన్ అయిపోయారని, మనం ఇబ్బంది పెట్టినా ప్రయోజనం లేదని గ్రహించిన తర్వాతనే మౌనంగా ఉంటున్నారని చెబుతున్నారు. అయితే బయట ఉన్న వారికి మాత్రం పవన్ కల్యాణ్ పూర్తిగా ప్రశ్నించే తత్వాన్ని కోల్పోయారని అంటున్నారు. మొత్తం మీద పవన్ కల్యాణ్ కు అధికారంలోకి వచ్చిన తర్వాత కానీ అసలు విషయం అర్థం కాలేదన్నది మాత్రం వాస్తవం.

## కౌన్సిలర్ నుంచి పెద్దల సభ వరకు..

ఏలూరు : ఆంధ్రప్రదేశ్ లో ఖాళీగా ఉన్న ఒక్క రాజ్యసభ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా పాకా వెంకట సత్యనారాయణ పేరు ఖరారు చేశారు. ప్రస్తుతం ఆయన ఏపీ బీజేపీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ గా ఉన్నారు. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన పేరు కూడా తెరపైకి వచ్చింది. అయితే అనూహ్యంగా ఆ స్థానం సోము వీర్రాజు దక్కించుకున్నారు. ఇప్పుడు అదే ప్రాంతానికి చెందిన నేతకు రాజ్యసభ సీటు కేటాయించారు.వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా ఉన్న విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంతో ఈ ఉపఎన్నిక వచ్చింది. మరో నాలుగేళ్ల వరకూ పదవి కాలం ఉన్న స్థానం కావడంతో ఎవరికి లభిస్తుందో అన్న చర్చ ప్రారంభమయింది. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డికి అవకాశం కల్పిస్తారని అనుకున్నారు. అయితే రాను రాను ఆయన పేరు వెనుకబడిపోయింది. తమిళనాడు రాజకీయ పరిణామాల రీత్యా.. అన్నామలైను ఏపీ నుంచి రాజ్యసభకు పంపి.. కేంద్ర మంత్రిని చేస్తారని అనుకున్నారు . అలాగే స్మృతి ఇరానీ పేరు కూడా పరిశీలనకు వచ్చింది. కానీ .. చివరికి స్థానిక నేత అయిన పాకా వెంకట సత్యనారాయణకు అవకాశం కల్పించాలని నిర్ణయించారు. వర్గాలకు పార్టీ అవకాశం కల్పించిందని ఆ పార్టీ నేతలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పదవులన్నీ ఒకే ప్రాంతానికి కేటాయిస్తూ ఉండటంతో బీజేపీలోని ఇతర ప్రాంత నేతల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. విజయసాయిరెడ్డి రాజీనామాతో ఏర్పడిన ఖాళీపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు ఆశలు పెట్టుకున్నారు. అయితే బీజేపీ కోటా నుంచి భర్తీ అని తేలటంతో వారు ఆశలు వదులుకున్నారు.

## జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు....

# పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్నీ చర్యలు చేపట్టండి

### నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన నిమిత్తం అవసరమైన నైపుణ్యాల పెంపునకు కృషి చేయండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్29: జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్నీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్ అద్యక్షతన జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (%ణ×జూజ%) సమావేశం జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉపాది అవకాశాల పెంపులో భాగంగా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు పరిశ్రమల శాఖ ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన నిమిత్తం వారికి అవసర మైన నైపుణ్యాల పెంపునకు చర్యలు చేపట్టడంలో భాగంగా జిల్లాలో గల పరిశ్రమలకు అవసరమైన శిక్షణ కలిగిన సిబ్బంది నిమిత్తం సంబందిత పరిశ్రమల తో సమన్వయం చేసుకుని శిక్షణ ఇప్పించ దంతో పాటు సర్టిఫికెట్ అందజేయడం సంబందిత అంశాలను జిల్లా నైపుణ్యా భివృద్ధి అధికారి జిల్లా పరిశ్రమ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలని తద్వారా ఉపాధి అవకాశాల పెంపుతో పాటు పరిశ్రమలకు అవసరమైన సిబ్బందికి కొరత ఉండదని ఈ దిశగా పనిచేయాలన్నారు. పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశంలో ప్రోత్సాహకాలు పొందిన పరిశ్రమల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఏం ఎస్ ఏం ఈ పార్కుల ఏర్పాటుకు కృషి చేస్తుందని తెలిపారు. జిల్లాలో ఏ పి ఐ ఐ సి ద్వారా ప్రతి నియోజకవర్గంలో ఒక ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అవసరమైన ల్యాండ్ ను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇది వరకే పరిశ్రమల స్థాపనకు కొరకు భూమి కేటాయింపులు చేసుకున్నవారు పరిశ్రమ లను స్థాపించే దిశగా చర్యలు చేపట్టాల న్నారు. జిల్లాలో 2024-25 ఆర్థిక సంవ త్సరానికి ఇప్పటి వరకు రూ. 557 కోట్లతో 61,619 మందికి ఉపాది కల్పించేలా 15,371 సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు ఉదయం పోర్టల్ దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నా రు. సింగల్ డెస్క్ పోర్టల్ కింద 05 మార్చి 2025 నుండి 26 ఏప్రిల్ 2025 వరకు 234 దరఖాస్తులు స్వీకరించగా 222 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయడమైనదని తెలిపారు. పి ఎం విశ్వకర్మ యోజన కింద శిక్షణ పొందిన వారి నుండి అందిన అప్లికేషన్ లలో 385 మందికి ఋణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఔత్సాహిక పారి శ్రామిక వేత్తలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఎం ఎస్ ఎం ఈ ల ఏర్పా టుకు అవగాహన కార్యక్రమాల నిర్వహణ గ్రామ/వార్డు సచివాలయాల సిబ్బంది. ద్వారా చేస్తున్నామన్నారు. ఈ సమా వేశంలో జిఎం ఇండస్ట్రీస్ వెంకట్ రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణారెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సుబ్బారావు,ఎల్డీఎం హరీష్, డిపిఓ సుధాకర్ రావు,వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు మురళి కృష్ణా, మధుసూదన్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ ఈ ఇస్మాయిల్, జిల్లా పండ్ల సమాఖ్య సభ్యులు బాబీ, ఎస్ ఎస్ సి సి ఐ ఛైర్మన్ డేవిడ్ బ్రెయినాడ్ మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036